## సమ్మె కాలపు హామీలపై జిఓలు విడుదల చేయాలని రేపు ధర్నాలు

- ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

మున్సిపల్ కార్మికులు సమ్మె విరమించి నెలరోజులు కావస్తున్నా.. ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సంబంధించిన జిఓలను ఇప్పటి వరకూ విడుదల చేయకపోవడం తగదని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె నాగభూషణ, కె ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. తక్షణం సమ్మెకాలంలో ప్రభుత్వం మున్సిపల్ కార్మికులతో చేసుకున్న ఒప్పందం మేరకు ఉత్తర్వులు విడుదల చేయాలని ఈ నెల 6న అన్ని జిల్లా కేంద్రాల్లో ఫెడరేషన్ చేపట్టిన ధర్నాలను జయప్రదం చేయాలని కోరారు. సమ్మె విరమణ సందర్భంగా రెండు, మూడు రోజుల్లో జిఓలు విడుదల చేస్తామని హామీ ఇచ్చి విస్మరించడం తగదని అన్నారు. ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు చేపట్టిన ధర్నాల్లో అన్ని విభాగాల్లో పనిచేసే మున్సిపల్ వర్కర్లు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## షర్మిలపై దుష్ప్రచారం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిలపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని ప్రతిఒక్కరూ ఖండించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ కోరారు. ఈ మేరకు ఆదివారం సోషల్ మీడియా వేదికగా వైఎస్ షర్మిలపై జరుగుతున్న దాడిని ఖండిస్తూ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాన్ని విమర్శించిన వారిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో వ్యక్తిత్వహననానికి పాల్పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న వైఎస్ షర్మిలను ఉచ్చరించడానికి సాధ్యం కాని పదాలతో వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని అన్నారు. సొంత చెల్లెలుపై పైశాచికంగా సోషల్ మీడియాలో సొంత పార్టీ కార్యకర్తలు దాడి చేస్తున్నా సిఎం జగన్ స్పందించకపోవడం తగదని అన్నారు. షర్మిలపై దాడిని నిలువరించాలని కోరారు.

## తిరుమలలో యాత్రికుల రద్దీ

- శ్రీవారి దర్శనానికి పది గంటలు

**ప్రజాశక్తి- తిరుమల**

తిరుమలలో యాత్రికుల రద్దీ కొనసాగుతోంది. ఆదివారం ఒక్కరోజే శ్రీవారిని 54 వేల మంది దర్శించుకున్నారు. 24 కంపార్టమెంట్లు యాత్రికులతో నిండిపోయాయి. శ్రీవారి దర్శనానికి పది గంటలు సమయం పడుతోందని టిటిడి అధికారులు తెలిపారు. గడిచిన మూడు రోజులుగా యాత్రికులు అధిక సంఖ్యలో తరలిరావడంతో తిరుమల కొండ రద్దీగా మారింది. మరో రెండు రోజులు రద్దీ కొనసాగే అవకాశముందని టిటిడి అధికారులు అంచనా వేస్తున్నారు. యాత్రికులు చెల్లించుకున్న మొక్కుల ద్వారా శ్రీవారి హుండీకి రూ.3.15 కోట్ల ఆదాయం సమకూరిందని టిటిడి అధికారులు తెలిపారు.

## పేటియం బ్యాంక్ ఖాతాదారులకు ఎస్‌బిఐ ఎర్రతివాచీ

**న్యూఢిల్లీ :** పేటియం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్‌బిఐ నియంత్రణ చర్యల నేపథ్యంలో ఆ సంస్థ వ్యాపారులకు మద్దతు ఇవ్వడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) సన్నద్ధంగా ఉందని ఎస్‌బిఐ చైర్మన్ దినేష్ ఖారా తెలిపారు. పేటియం పేమెంట్ బ్యాంక్ ఖాతాల వన్ టైం మైగ్రేషన్‌కు వ్యాపారులను స్వాగతించడానికి సంతోషంగా ఉన్నామన్నారు. "మేము వ్యాపారులందరినీ చేరదీస్తున్నాము. తాము పాయింట్ ఆఫ్ సేల్ టెర్మినల్స్, క్యూఆర్ కోడ్‌లు లేదా యాప్ ఆధారిత పరిష్కారాలకు మద్దతు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నాము." అని ఖారా తెలిపారు.

## ఉత్తర ప్రదేశ్‌లో ఉత్తుత్తి పెళ్లిళ్లు

(మొదటి పేజీ తరువాయి)

డబ్బులిస్తామంటూ వరుడుగా కూర్చోబెట్టారని చెప్పాడు. తనలాగే చాలామందిని అలాగే కూర్చోబెట్టారని తెలిపాడు.

మరో యువకుడు బబ్లూ మాట్లాడుతూ రూ.2000 నుంచి రూ.3000 ఇస్తామని, పెళ్లి వేడుకలో కూర్చోబెట్టారని చెప్పాడు. తనకు డబ్బులు ఇవ్వలేదని, వధువు ఎక్కడికి వెళ్లిందో తెలీదని అన్నాడు.

ఈ విషయమై బిజెపి ఎమ్మెల్యే కేత్కీసింగ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రెండు రోజుల ముందే తనకు సమాచారం అందిందన్నారు. కొందరు మోసానికి పాల్పడి ఉంటారని తాను అనుమానించానని, పూర్తిస్థాయిలో విచారణ జరుగుతోందని ఆమె తెలిపారు. ఈ అంశంపై దర్యాప్తునకు ముగ్గురు సభ్యులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని అధికారులు చెప్పారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి దీపక్ శ్రీవాస్తవ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణలో పెళ్లయిన వారు మళ్లీ పెళ్లి చేసుకున్నట్లు తేలింది. సామూహిక వివాహాలు జరిగిన జంటల్లో కనీసం 190 జంటలు వివాహానికి అనర్హమైనవని తేలినట్లు యుపి టాక్ నివేదిక పేర్కొంది.

**విచిత్రాలెన్నో...**

వరుడు లేకుండా వధువులే ఉండటం కూడా వీడియోలో కనిపిస్తోంది. వరుడు, వధువు ఎదురెదురుగా కూర్చోవాల్సి ఉంది. కాగా, వధువు ఒక్కరే కూర్చోవడం, వారంత వారే మెడలో మాల వేసుకోవడం కనిపించింది.

సాధారణంగా పెళ్లిళ్లలో అమ్మాయిలకు ముసుగులు వేస్తారు. కానీ, ఈ పెళ్లిళ్లలో పెళ్లి కొడుకులు తమ ముఖాలు కనిపించకుండా పూర్తిస్థాయిలో ముసుగులు వేసుకోవడం చూడొచ్చు.

## తహశీల్దార్ రమణయ్య హత్యకు
# ఆ పది ఫ్లాట్ల వివాదమే కారణమా?

- 'రియల్టర్'పై అనుమానాలు
- విచారణ చేయాలని ఆర్‌డిఒకు కలెక్టర్ ఆదేశం


తహశీల్దార్ హత్యతో చర్చనీయాంశమవుతున్న జ్యూయెల్ అపార్టుమెంట్

**ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో**

విశాఖ నగరం కొమ్మాది సమీపాన ఓ అపార్టుమెంట్ వద్ద శుక్రవారం రాత్రి తహశీల్దార్ రమణయ్య హత్యకు మధురవాడ రుషికొండ ఐటి హిల్స్ సర్వే నెంబరు 380 పరిసర ప్రాంతంలోగల జ్యూయెల్ అపార్టుమెంట్‌లో రూ.కోట్ల విలువైన పది ఫ్లాట్ల రెగ్యులరైజేషన్ వివాదమే కారణమని ప్రచారం జరుగుతోంది. ఈ హత్యోదంతంపై విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున భీమిలి ఆర్‌డిఒ భాస్కర్‌రెడ్డిని విచారణకు ఆదేశించారు. విశాఖ రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో ఎన్ని ఫైళ్లు, ఏ రకమైన కేటగిరీలకు చెందినవి పెండింగ్‌లో ఉన్నాయో తెలపాలని ఈ ఆదేశాల్లో పేర్కొన్నారు. 2019లో జగన్ సర్కారు రాకముందు టిడిపి కాలంలో 338 జిఒను రెగ్యులరైజేషన్ కోసం తెచ్చారు. ఈ క్రమంలో జ్యూయెల్ అపార్టుమెంట్‌లోని వంద ఫ్లాట్లకుగానూ 90 ఫ్లాట్లు క్రమబద్ధీకరణ అయ్యాయి. అయితే, ఈ ఫ్లాట్లలో ప్రభుత్వ గెడ్డపోరంబోకు భూమి కొంత ఉన్నట్లు, రియల్ ఎస్టేట్ యజమాని అప్పట్లో కొందరు రెవెన్యూ అధికారులను వివిధ మార్గాల్లో సంతృప్తిపర్చి వ్యవహారాన్ని చక్కబెట్టుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మిగిలిన పది ఫ్లాట్లకు సంబంధించిన స్థలం 22 (ఎ)లో ఉన్నట్లు సమాచారం. ఇటువంటి స్థలాలను సక్రమమైన డాక్యుమెంట్లు చూపి క్రమబద్ధీకరణ చేసుకోవాలి. ప్రభుత్వ విలువ చెల్లించాలి. ఈ ప్రాంతంలో గజం స్థలం రూ.2 లక్షల నుంచి 3 లక్షల వరకూ ధర పలుకుతోంది. 2019లో వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చాక 22 (ఎ) నుంచి తొలగించడానికి తహశీల్దారు రమణయ్యను సదరు రియల్టర్ సంప్రదించినట్లు తెలుస్తోంది. అప్పటికే రియల్టర్ ఆ పది ఫ్లాట్లను కొందరు ఎన్‌ఆర్‌ఐలకు విక్రయించి వారి నుంచి కోట్ల రూపాయలు తీసుకున్నట్లు సమాచారం. గతంలో ఈ ఫ్లాట్లపై అంగీకరించి గడిచిన రెండేళ్లుగా తహశీల్దార్ రమణయ్య రివర్స్ అయినట్లు ప్రచారం జరుగుతోంది. ఎక్కువ పనులను తన మీద వేసుకుని అవతల వారికి హామీ ఇచ్చి ఆయన ఇబ్బంది పడేవారని రెవెన్యూ ఉద్యోగులు చెబుతున్నారు. ఈ పది ఫ్లాట్ల క్రమబద్ధీకరణ వ్యవహారంలో కాలయాపన జరగడం, సదరు రియల్టర్ పలుమార్లు తిరగడం, ఈ ఫ్లాట్లను కొనుగోలు చేసిన వారు రియల్టర్‌పై ఒత్తిడి పెంచడం తదితర కారణాల నేపథ్యంలో రమణయ్య హత్య జరిగినట్టు ప్రచారం జరుగుతోంది. రియల్టర్‌పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆయనపై హైదరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసులు ఉన్నట్లు సమాచారం. విజయవాడ నుంచి విశాఖకు మకాం మార్చిన సదరు రియల్టర్ రియల్ ఎస్టేట్ సెటిల్‌మెంట్లు కూడా చేస్తున్నట్లు పలువురు చెబుతున్నారు. ఇటీవల కాలంలో విశాఖ జిల్లాలో 70కి పైగా భూ వివాదాల్లో రూ.వందల కోట్లు చేతులు మారిన వైనం తెలిసిందే. భూ వివాదాల నేపథ్యంలో బెదిరింపులు, దాడులు, వ్యక్తుల హత్యకు పథకాలు వంటివి నానాటికీ పెరుగుతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తహశీల్దార్ రమణయ్య హత్యపై భీమిలి ఆర్‌డిఒ భాస్కరరెడ్డిని 'ప్రజాశక్తి' సంప్రదించగా, పోలీసు విచారణ కొనసాగుతోందని తెలిపారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

## రానున్న ఎన్నికల్లో ఒపిఎస్ సాధనే ఎజెండా

- యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు

**ప్రజాశక్తి - కాకినాడ :** రాబోయే ఎన్నికల్లో ఒపిఎస్ సాధనే ఎజెండా కావాలని, అందుకు ఉద్యోగ, ఉపాధ్యాయులు సన్నద్ధం కావాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కాకినాడలోని యుటిఎఫ్ హోంలో ఆదివారం ఓట్ ఫర్ ఒపిఎస్ అనే నినాదంతో పాత పెన్షన్ పునరుద్ధరణ రాజకీయ ఎజెండా కావాలని ఆకాంక్షిస్తూ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తామని గత ఎన్నికల ముందు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని విస్మరించారని అన్నారు. జిపిఎస్ వల్ల ఎటువంటి ఉపయోగమూ లేదని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఒపిఎస్ సాధనే ఎజెండా చేయాలని అన్ని రాజకీయ పక్షాల నాయకులను మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో కలుస్తామని చెప్పారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలన్నింటినీ సంఘటిత పరచి ఒపిఎస్ సాధనే లక్ష్యంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి టి.అన్నారాం, జిల్లా అధ్యక్షుడు కెవివి నగేష్, ప్రధాన కార్యదర్శి టి.రవిచక్రవర్తి, జిల్లా కార్యదర్శి టి.సీతారామయ్య, కుటుంబ సంక్షేమ పథకం కార్యదర్శి ఎన్.గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపికి అభ్యర్థులు దొరకడం లేదు

- మంత్రి అంబటి

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

రానున్న ఎన్నికల్లో టిడిపికి అభ్యర్థులు దొరికే పరిస్థితి లేదని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గుంటూరులోని మామిడి గార్డెన్స్‌లో ఆదివారం జరిగిన రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి రాము అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. వైసిపి నాయకులు కొత్త చిన్నపరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ.. తాము ఎన్నికలకు 'సిద్ధం' అని ప్రకటిస్తే.. చంద్రబాబు 'రా కదలి రా' అని అభ్యర్థులను వెతుక్కునే పనిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ ఇతర ప్యాకేజీలు మాట్లాడుకునే పనిలో ఉన్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో రైతులను, డ్వాక్రా మహిళలను రుణమాఫీ పేరుతో మోసం చేశారని విమర్శించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి 175 సీట్లు సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని, టిడిపి, జనసేన, బిజెపి కలిసి వచ్చినా తమకు ఎటువంటి ఢోకా లేదని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు షర్మిల వ్యాఖ్యలను ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ భేటీపై స్పందిస్తూ.. సీట్ల కోసం భేటీ అయ్యారో.. నోట్ల కోసం భేటీ అయ్యారో వారే సమాధానం చెప్పాలన్నారు. రాజకీయాల్లో సీట్లు రాని వారు పార్టీలు మారడం సహజమని పేర్కొన్నారు. మంత్రి విడదల రజనీ మాట్లాడుతూ.. వైసిపిలో కష్టపడే నాయకులకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. సభలో ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, మేయర్ కావటిమనోహర్ నాయుడు, ఎమ్మెల్యే మద్దాలి గిరి తదితరులు ప్రసంగించారు.

## వైసిపికి మాజీ ఎమ్మెల్యే మక్కెన గుడ్‌బై

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

పల్నాడు జిల్లా వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు వైసిపికి రాజీనామా చేస్తున్నట్టు ఆదివారం ప్రకటించారు. ఆయన ఈసారి వినుకొండ సీటు తనకు వస్తుందని ఆశించారు. టికెట్ రాకపోవడంతో పార్టీని వీడారు. 2004లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన ఆయనకు 2009లో ఆ పార్టీ టికెట్ ఇవ్వలేదు. దీంతో 2012లో ఆయన వైసిపిలో చేరారు. 2014, 2019లో వైసిపి నుంచి పోటీ చేసే అవకాశం రాలేదు. ఈసారి కూడా అవకాశం లేకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో వినుకొండలోని తన అనుచరులతో ఆయన సమావేశమై వైసిపికి రాజీనామా చేస్తున్న విషయాన్ని ప్రకటించారు. నర్సరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయులు ఇటీవల వైసిపి నుంచి తప్పుకోవడంతో ఆయన అనుచరుడుగా ఉన్న మక్కెన కూడా పార్టీ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. కృష్ణదేవరాయులు త్వరలో టిడిపిలో చేరడానికి రంగం సిద్ధం చేసుకోవడంతో ఆయనతో కలిసి మక్కెన కూడా టిడిపిలోకి వెళ్లడానికి వెళ్లనున్నారనే ప్రచారం జరుగుతోంది.

## గ్రూప్స్ పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా చదవాలి

- అవగాహన సదస్సులో ఎమ్మెల్సీలు లక్ష్మణరావు, ఐవి

**ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి :** గ్రూప్స్, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు క్రమశిక్షణతో ప్రణాళిక ప్రకారం ప్రిపేర్ అవ్వాలని ఎమ్మెల్సీ, పోటీ పరీక్షల నిపుణులు కెఎస్ లక్ష్మణరావు, ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు సూచించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, వీరేశలింగం విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం గ్రూప్స్, డివైఇఒ పోటీ పరీక్షల అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో లక్ష్మణరావు మాట్లాడుతూ అభ్యర్థులు సిలబస్‌పై పట్టు కలిగి ఉండాలని, ప్రీవియస్ పేపర్లు క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రశ్నపత్రంలో ఇచ్చిన ప్రశ్నలను బాగా అవగాహన చేసుకున్న తర్వాతే సమాధానం రాయాలని తెలిపారు. భారత సమాజం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ అనే రెండు సబ్జెక్టుల నుంచి 60 మార్కులకు పేపర్ ఉంటుందని ఇవి అన్నీ స్పెషలైజేషన్ సబ్జెక్టుల వారికి కీలకమైనవన్నారు. ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా గ్రూప్స్, డిఎస్‌సి ఇతర పోటీ పరీక్షలు నిర్వహించకుండా, రాష్ట్రంలో సుమారు 2.50 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా ప్రభుత్వ నోటిఫికేషన్లు ఇవ్వలేదన్నారు.

# మానవతావాది డాక్టర్ జ్యోతి

- సంస్మరణ సభలో సిపిఎం సీనియర్ నాయకులు మధు



డాక్టర్ జ్యోతి సంస్మరణ సభలో మాట్లాడుతున్న మధు

**ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి**

ప్రజల పట్ల గౌరవ భావంతో, తల్లిదండ్రుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన గొప్ప మానవతావాది డాక్టర్ జ్యోతి అని మాజీ ఎంపి, సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు కొనియాడారు. మానవతావాదాన్ని అలవరుచుకోవడమే జ్యోతికి ఇచ్చే నివాళి అన్నారు. వృత్తిలోనూ ప్రవృత్తిలోనూ మానవత్వం మూర్తీభవించిన డాక్టర్ సిరివరపు జ్యోతి సంస్మరణ సభ కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం కాటూరు గ్రామంలో ఆదివారం జరిగింది. సమత నర్సింగ్ హోం వైద్యులు చంద్రశేఖరరావు అధ్యక్షతన జరిగిన సభలో మధు మాట్లాడుతూ.. జ్యోతి తల్లిదండ్రులు నాగెళ్ల రాజేశ్వరమ్మ, జానకిరామయ్యల పేరుతో ఉయ్యూరులో ట్రస్టు నిర్మించారని, దాని నిర్వహణకు అవసరమైన నిధులను కేటాయించారని తెలిపారు. జ్యోతి ఆశయాలను నెరవేర్చేందుకు సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎంబివికె ట్రస్టు బాధ్యులు పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక భావాలున్న జ్యోతి అన్ని మతాలవారికి సాయం చేశారని తెలిపారు. ఆమె సెక్యులర్ దృక్పథం కలిగి ఉన్నారన్నారు. మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యే అన్నే విజయలక్ష్మి మాట్లాడుతూ తల్లిదండ్రుల బాటలోనే జ్యోతి ప్రజలకు అసాధారణ సేవలందించారని కొనియాడారు. రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి వై.కేశవరావు మాట్లాడుతూ ప్రజాసేవలో ముందున్న రాజేశ్వరమ్మ, జానకిరామయ్య లక్షణాలను జ్యోతి పుణికిపుచ్చుకున్నారని తెలిపారు. సిపిఎం రాష్ట్ర నాయకులు కాట్రగడ్డ స్వరూపరాణి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయ సాధనకు జ్యోతి కృషి చేశారన్నారు. తొలుత నేతలు జ్యోతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, వైద్యులు నీరజ, పూర్ణచంద్రరావు, అమన్, సుధాకర్, వెంకట్, జానకిరామయ్య విజ్ఞాన కేంద్రం బాధ్యులు నిమ్మాది గోపాల్, ఎస్‌కె ఇస్మాయిల్, విశ్వశాంతి విద్యా సంస్థల అధినేత మాదల సుబ్రహ్మణ్యేశ్వరరావు, సిపిఎం, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన హక్కులకు ముప్పు

- ఆదివాసీ జెఎసి రాష్ట్ర కన్వీనర్ బాబూరావునాయుడు

**ప్రజాశక్తి - మెళియాపుట్టి (శ్రీకాకుళం)**

గిరిజన హక్కులకు ముప్పు పొంచి ఉందని ఆదివాసీ జెఎసి రాష్ట్ర కన్వీనర్, విశ్రాంత ఐఎఎస్ అధికారి టి.బాబూరావునాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజనులు ఐక్యంగా పోరాడడం ద్వారానే హక్కులు కాపాడుకోగలరని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టిలో ఆదివాసీ సేన ఆధ్వర్యాన ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులపై గిరిజనులకు అవగాహన అవసరమని పేర్కొన్నారు. ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వెంకటేశ్వరరావు, వి.కృష్ణారావు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఓట్ల కోసం ఆదివాసీలను దగా చేస్తూ గిరిజనేతరులను ఎస్‌టి జాబితాలో చేరుస్తామని తప్పుడు వాగ్దానాలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. శ్రీకాకుళం జిల్లాలో బెంతు ఒరియాలు లేరని తెలిపారు. బెంతు ఒరియాల పేరుతో బిసి-ఎకి చెందిన వడ్డి కులస్తులు ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే రెండు వేల నకిలీ ఎస్‌టి కుల ధ్రువీకరణ పత్రాలు పొంది పలు ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ న్యాయవాది ఊకే రవి మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న కులగణనలో బెంతు ఒరియాగా నమోదు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, బోయ/వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చడానికి అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని, మత్స్యకారులు, మేదర ఇతర గిరిజనేతరులను ఆదివాసీల తెగలో చేర్చొద్దని డిమాండ్ చేశారు. సమావేశంలో జడ్‌పిటిసి గూడ ఎండయ్య, పడాల భూదేవి, ఆదివాసీ వికాస్ పరిషత్ రాష్ట్ర సహాధ్యక్షులు వాబ యోగి, గిరిజన సంఘాల నాయకులు సవర చొక్కారావు, సవర కుమార్, పెద్దింటి చంద్రరావు, తెంబూరు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బాబూరావు నాయుడు

## ఫెయిల్యూర్ సిఎంగా జగన్

- టిడిఎల్‌పిలో చంద్రబాబు

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

అబద్ధాలు, అసత్యాలతో ప్రజలను వంచిస్తున్న జగన్‌కు ప్రజాకోర్టులో శిక్ష పడటం ఖాయమని, అతిపెద్ద ఫెయిల్యూర్ ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నికల ముందు ఊరూరా తిరిగి అడ్డగోలుగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పుడు ప్రజలను నిట్టనిలువునా మోసం చేశారని విమర్శించారు. ఉండవల్లిలోని తన నివాసంలో టిడిపి శాసనసభా పక్ష సమావేశం ఆదివారం జరిగింది. టిడిఎల్‌పి ప్రచురించిన 'ప్రజాకోర్టు-జగన్ నెరవేర్చని హామీలు' ఛార్జ్‌షీట్‌ను చంద్రబాబు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మేనిఫెస్టో, పాదయాత్రలో మొత్తం 730 హామీల్లో 21 శాతం అమలు చేయకుండా 99 శాతం అమలు చేశానంటూ ప్రజల్ని వంచిస్తున్నారని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోనని హామీ ఇచ్చి, రూ.64 వేలకోట్ల భారం మోపారని అన్నారు. మద్య నిషేధం హామీని అటకెక్కించి మద్యం అమ్మకాలతో భవిష్యత్‌లో వచ్చే ఆదాయాన్ని తాకట్టుపెట్టి రూ.25 వేల కోట్లు అప్పులు తెచ్చారని తప్పుబట్టారు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ హామీ గాలికొదిలేశారని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, పన్నులు, ఛార్జీలతో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపారని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరలపై మాట తప్పి జనం జేబులు కొల్లగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంలో సిపిఎస్ రద్దు హామీపై మాట తప్పారన్నారు. మెడలు వంచైనా ప్రత్యేక హోదా సాధిస్తానన్న హామీపై మాటే మాట్లాడడం లేదని విమర్శించారు. జలయజ్ఞం అంటూ ఆర్భాటంగా ప్రకటించి, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని పేర్కొన్నారు. ప్రతియేటా జనవరి ఒకటిన జాబ్ క్యాలెండర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. సొంత జిల్లాలో ఏర్పాటు చేస్తానన్న స్టీల్ ప్లాంట్ నిర్మాణంపై నాలుక మడతేశారని విమర్శించారు. పోలీసులకు వీక్లీ ఆఫ్ హామీ గాలికొదిలేశారని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు, శాసనమండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

TATA

**టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదు కార్యాలయం చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గనపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400013
శాఖ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డో.నం: 54-15-4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీసు రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ భవనం, విజయవాడ-520008

**స్థిరాస్తి యొక్క అమ్మకం కొరకు నోటీసు**

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువుతూ రూల్ 8(6) క్రింద)

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు రూల్ 9(1) తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు

**టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)కి తనఖాగా ఉంచబడిన స్థిరాస్తిని క్రింద వివరించిన స్థిరాస్తిని గురించి సాధారణ ప్రజలుకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత లేదా వారి చట్టపరమైన వారసులు/ప్రతినిధులు (రుణగ్రహీతలు)లకు దీని ద్వారా నోటీసు ఇవ్వడింది. టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క ఆధీకృత అధికారి తీసుకున్న **స్వాధీనం 21.02.2024**న దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు బకాయిలను రికవరీ చేయడానికి **"ఎక్కడ ఉందో అలాగే ఉంది" మరియు "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది"** ఆధారంగా. రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ దిగువన పేర్కొనబడ్డాయి. ఏదైనా వాయిదా/విక్రయాలు నిలిపివేయబడినప్పుడు, పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్/ఆస్తి దీని ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఇ -వేలం 21.02.2024న మ. 2గం.లకు . ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి యొక్క డిమాండ్ డ్రాఫ్ట్‌ను కలిగి ఉన్న సీల్డ్ ఎన్వలప్‌ను టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ ఆధీకృత అధికారికి బ్రాంచ్ అడ్రసు: **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్,** డోర్ నెం. 54.15.4సి/1, 5వ అంతస్తు, ఆర్.కె. గల్లెరియా శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్డు, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద **20.02.2024, సా.5గం.ల** లోపు సమర్పించాలి.

క్రింద వివరించిన క్లుప్త వివరాల ప్రకారం సురక్షి ఆస్తి/ స్థిరాస్తి విక్రయం "పరిస్థితి ఉన్న చోటనే" ఉంటుంది.

| క్ర. సం | లోన్ ఎకౌంట్ నెం. మరియు శాఖ | రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) చట్టపరమైన వారసులు/ న్యాయ ప్రతినిధి/ తనఖాదారు(లు) పేర్లు | డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం | రిజర్వ్ మొత్తం | బయానా మొత్తం | స్వాధీనతా విధానం |
|---|---|---|---|---|---|---|
| 1. | 9556128 | శ్రీ. సత్యనారాయణ సలాది, వెంకటలక్ష్మి సలాది | రూ.2,11,81,849/- (రెండు కోట్ల పదకొండు లక్షల ఎనభై ఒక్క వేల ఎనిమిది వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు 20-05-2023 | రూ.3,77,00,000/- (మూడు కోట్ల డెభై ఏడు లక్షల రూపాయలు మాత్రమే) | రూ. 37,70,000/- (ముప్పై ఏడు లక్షల డెభై లక్షల వేల రూపాయలు మాత్రమే) | లాంఛనప్రాయం |
| **స్థిరాస్తి వివరణ:** విశాఖపట్నం రిజిస్ట్రేషన్ ఉపజిల్లా మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వాల్టేర్ వార్డు యొక్క టి.ఎస్.నం.52/1బి/1ఎ, బ్లాక్ నం.4 ద్వారా కవర్‌చేయబడిన డిటిపి తేది : 24.12.1948న వైడ్ ఎల్.పి.నం.11/1948 ఆమోదించబడిన ఉన్న ప్లాట్ నం.20 భాగం మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ శ్రీ సలాది సత్యనారాయణ పేరు మీద ఉన్న సైట్ కొలత 600 చ.గ.లు. లేదా 501.678 చ.మీ.లు.తో కలిపి దానిపై ఎ.సి. షీట్స్ షెడ్ బేరింగ్ డో.నం.8-1-63/29/1, ఆస్తి ట్యాక్స్ మూల్యాంకనం నం.100002/71524, తో విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నం.112213ఎ304297177, **హద్దులు : తూర్పు** : పెద్దవాల్టేర్ గ్రామంకు దారి తీసే రోడ్డు, **పడమర :** చిల్లా వీర వెంకట సీతారామ రెడ్డి మరియు ఇతరులకు చెందిన మిగిలిన సైట్, **ఉత్తరం :** డాక్టర్స్ కాలనీకి దారితీసే 50 అ.లు. వెడల్పు రోడ్డు, **దక్షిణం :** కరకచెట్టు రోడ్డు. | | | | | | |
| 2. | 9569091 | శ్రీ. బిహెచ్. లక్ష్మీ నారాయణ పోలిరెడ్డి కుమార్ | రూ.4,44,226/- (నాలుగు లక్షల నలభై నాలుగు వేల రెండు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) మరియు 31.01.2023 | రూ.28,50,000/- (ఇరవై ఎనిమిది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) | రూ.2,85,000/- (రెండు లక్షల ఎనభై ఐదు వేల రూపాయలు మాత్రమే) | భౌతికం |
| **స్థిరాస్తి వివరణ :** విశాఖపట్నం జిల్లా, భోగాపురం సబ్ రిజిస్ట్రేషన్ అధికార పరిధి, భోగాపురం మండలం, పోలిపల్లి గ్రామ పంచాయతీ మరియు రెవెన్యూ గ్రామం యొక్క సర్వే నం.76 ద్వారా కవర్‌చేయబడిన శ్రీ.భీమవరపు లక్ష్మీ నారాయణ పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.873/2016 మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఖాళీ సైట్ యొక్క ప్లాట్ కొలిచే పరిధి 220 చ.గ.లు. లేదా 183.94 చ.మీ.లు. తేది : 01.09.2015, ఉడా వైడ్ ఎల్.పి.నం.88/2015 ద్వారా ఆమోదించబడిన "పెరామ్స్ ఆదిత్య గ్రాండ్" లో బేరింగ్ ప్లాట్ నం.462 మరియు క్రింది విధమైన **హద్దులు : తూర్పు** : 40' అ.లు. రోడ్డు, **దక్షిణం :** 36 అ.లు. లేదా 10.972 మీ.లు., **ఉత్తరం :** 55 అ.లు. లేదా 16.76 మీ.లు., **దక్షిణం :** 55 అ.లు. లేదా 16.76 మీ.లు. విస్తీర్ణం : 220 చ.గ.లు. | | | | | | |
| 3. | 10626638 | శ్రీ. ప్రదీప్ కుమార్ శర్మ, శ్రీమతి. పూనా శర్మ | రూ.8,88,149/- (ఎనిమిది లక్షల ఎనభై ఎనిమిది వేల ఒక వందా నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు 12.12.2022 | రూ.12,95,000/- (పన్నెండు లక్షల తొంభై ఐదు వేల రూపాయలు మాత్రమే) | రూ.1,29,500/- (ఒక లక్షా ఇరవై తొమ్మిది వేల ఐదు వందల రూపాయలు మాత్రమే) | భౌతికం |
| **స్థిరాస్తి వివరణ :** విశాఖపట్నం జిల్లా మరియు భీమునిపట్నం సబ్ రిజిస్ట్రేషన్ అధికార పరిధి, విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం, బుడ్డివలస గ్రామం, బాపిరాజు తాళ్లవలస పంచాయతీ యొక్క సర్వే నం.55/1పి ద్వారా కవర్ చేయబడిన మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ శ్రీ. ప్రదీప్ కుమార్ శర్మ పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.2180/2019 ఖాళీ సైట్ కొలిచే పరిధి 200 చ.గ.లు. (లేదా) 167.22 చ.మీ.లు. తేది : 11.04.2018, ఉడా వైడ్ ఎల్.పి.నం.30/2018 ద్వారా ఆమోదించబడిన బ్లాక్-ఇ "పెరామ్స్ ఆదిత్య లహరి" లో ప్లాట్ నం.77 మరియు క్రింది విధమైన హద్దులు : **సరిహద్దులు : తూర్పు** : ఎల్.పి.నం.87/2017 లో ప్లాట్ నం.149, **దక్షిణం :** ప్లాట్ నం.78, **పడమర :** 40 అ.లు. లే అవుట్ రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నం.76. **కొలతలు : తూర్పు** : 30 అ.లు. (లేదా) 9.144 మీ.లు., **దక్షిణం :** 60 అ.లు. (లేదా) 18.288 మీ.లు., **పడమర :** 30 అ.లు. (లేదా) 9.11 మీ.లు., **ఉత్తరం :** 60 అ.లు. (లేదా) 18.288 మీ.లు. | | | | | | |

వేలం వద్ద, సాధారణ ప్రజలు వ్యక్తిగతంగా వారి బిడ్(లు) దాఖలు చేయుటకు ఆహ్వానించడమైనది
రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) ఈ నోటీసు ప్రచురించిన 15 రోజులలోపు మొత్తం బకాయిలను తదుపరి వడ్డీతో చెల్లించడానికి ఇక్కడ చివరి అవకాశం ఇవ్వబడింది. లేని పక్షంలో స్థిరాస్తి షెడ్యూల్ ప్రకారం విక్రయించబడుతుంది. పైన పేర్కొన్న విధంగా చెల్లించాల్సిన మొత్తం, వడ్డీ మరియు ఖర్చులు (అమ్మకపు ఖర్చుతో సహా) పైన పేర్కొన్న మొత్తాన్ని 'ఆధీకృత అధికారికి టెండర్ చేస్తే ఇ వేలం నిలిపివేయబడుతుంది లేదా అటువంటి సురక్షితమైన రుణం, వడ్డీ మరియు ఖర్చులు చెల్లించినట్లు ఇ-వేలం తేదీకి ముందే అతని సంతృప్తికి రుజువు ఇచ్చినట్లయితే.
ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ అమ్మకానికి సంబంధించి ఏ విధమైన విధిని కలిగి ఉన్నా, అయితే, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వేలం వేయాలి, అమ్మిన ప్రవచనంలో ఆసక్తిని సంపాదించడానికి కొనుగోలుదారుడు ప్రయత్నిస్తాడు.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో సూచించిన షరతులకు లోబడి ఉండవలెను మరియు తదుపరి షరతులు అనుసరించవలెను:
**నోట్: ఇ-వేలం 21.02.2024న మ.2.00గం.ల నుండి 3.00గం.ల మధ్యన ప్రతి 10 నిమిషాల పొడగింపుతో పోర్టల్ https://bankauctions.in/ ద్వారా జరుగుతుంది.**

**నియమాలు మరియు నిబంధనలు:**

**1)** దిగువ షెడ్యూల్‌లో ప్రత్యేకంగా పేర్కొన్నట్లుగా క్రింది సంతకందారునికి ఉన్నంత సమాచారం మేరకు సరైనవి, కాని క్రింది సంతకందారుడు ఈ ప్రొక్లేమేషన్‌లో ఏదేని పొరపాటు, మిస్‌స్టేట్‌మెంట్ లేదా లోపానికి సమాధానం ఇవ్వరు. మొత్తం బిడ్ లేదా బిడ్డరుదారుకు ఏదేని వివాదాలు తలెత్తితే, ఆ లాట్ మళ్లీ ఒకసారి వేలం కొరకు ఉంచబడును.
**2)** ఆస్తిని రిజర్వు ధర కంటే తక్కువ ధరకు విక్రయించబడదు.
**3) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (పది వేల రూపాయాలు)**
**4)** ఆస్తి కొనుగోలు కోసం సమర్పించిన అన్ని బిడ్‌లు పైన పేర్కొన్న విధంగా ఎర్నెస్ట్ మనీతో పాటు "టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" కి అనుకూలంగా ఉండే డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా అందించబడతాయి. చెల్లించవలసిన శాఖ చిరునామా: ఎన్‌ఆఎఫ్‌టి/ ఆర్‌టిజిఎస్/ ఐఎమ్‌పిఎస్ ద్వారా ఇఎమ్‌డి కోసం, దయచేసి ఆధీకృత అధికారిని సంప్రదించండి. వేలం సఫలీకృతంకాని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగిఇవ్వబడును.
**5)** అధికృతగల బిడ్డరుదారు బిడ్‌కు చట్టపరంగా అర్హతపొందినగా అన్నివిధాలా కల్పించిన ఏదేని లాట్ కొనుగోలుదారుగా ప్రకటించబడతారు మరియు తదుపరిగా అతని ద్వారా బిడ్ మొత్తం రిజర్వు ధర కంటే తక్కువగా ఉండరాదు. ఆఫర్‌చేసిన ధర సరిగాలేనట్లుగా స్పష్టంగా కనిపిస్తే అత్యధిక బిడ్ యొక్క క్షిణత అనుమతించుట ఆధీకృత అధికారి యొక్క విచక్షణ మేరకు ఉంటుంది.
6) రికార్డు అయిన కారణాల కొరకు అమ్మకంను వాయిదా వేయుట/నిలుపివేయుట అనునది 'ఆధీకృత అధికారి' యొక్క విచక్షణ మేరకు ఉంటుంది.
**7) ఆస్తి యొక్క తనిఖీ 12.02.2024న ఉ.11 గం.ల నుండి సా.5.00గం.ల మధ్యలో చేపట్టవచ్చును.**
**8)** కొనుగోలుదారుగా ప్రకటించబడు వ్యక్తి, సదరు డిక్లేరేషన్ తరువాత వెంటనే, కొనుగోలుచేసిన మొత్తం/బిడ్‌లో ఇరవై ఐదు శాతంను 24 గం.లలోపు **'ఆధీకృత అధికారి'**కి డిపాజిట్ చేయవలెను మరియు సదరు డిపాజిట్ విషయంలో విఫలమైన యెడల, ఆస్తి వెంటనే ప్రైవేట్ ట్రీటీ ద్వారా తాజా వేలం/ అమ్మకానికి ఉంచబడుతుంది.
9) పై విధంగా చేసిన ప్రారంభ డిపాజిట్ విషయంలో, కొనుగోలు యొక్క మిగిలిన మొత్తంను ఆస్తి అమ్మకం నిర్ధారణ తేది నుండి 15వ రోజున లేదా ఆలోగా ఆధీకృత అధికారి కొనుగోలుదారు చెల్లించవలెను, లేదా ఒకవేళ 15వ రోజు ఆదివారం లేదా ఇతర సెలవు రోజువస్తే, 15వ రోజు తరువాత మొదటి రోజున చెల్లించవలెను.
10) పైన పేర్కొన్న సమయంలో ఏదైన విఫలం చెందితే, ప్రైవేట్ ట్రీటీ ద్వారా ఆస్తిని తాజాగా వేలం/విక్రయం జరుపబడును. డిపాజిట్ **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** ద్వారా ఇఎండి సహా వదులుకోవాల్సి ఉంటుంది మరియు విఫలమైన కొనుగోలుదారుడు ఆస్తి దావాలు కోల్పోవలసి ఉంటుంది.
**11)** ఆస్తికి సంబంధించిన **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి తెలిసినంత వరకు ఏదేని రుణాభారాలు వివరాలు: నిల్. ఆస్తికి పెట్టబడిన క్లెయింలు ఏవేని ఉన్నట్లయితే మరియు దీని స్వభావం మరియు విలువపై కలిగియున్న ఏదేని ఇతర తెలిసిన వివరాలు : లేవు. పైవి కాక ఇతరములు ఏవీలేవు.
**12) ఏదైనా ఇతర వివరాల కోసం లేదా ఇ-వేలం పై ఆన్ లైన్ శిక్షణ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెసెర్స్ 4క్లోజర్, బ్లాక్ నం.605 ఎ, 6వ అంతస్తు, మైత్రి వనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్-500038 ద్వారా దీని కార్డినేటర్స్ శ్రీ.అరిజిత్ కుమార్ దాస్, మొబైల్ నం: 8142000725, 8142000066, 8142000062 ఇ మెయిల్ : arijit@bankauctions.in మరియు ఇ మెయిల్ : info@bankauctions.in లేదా మనిష్ బన్సాల్, ఇ మెయిల్ ఐడి: Manish.bansal@tatacapital.com ని సంప్రదించవచ్చు. ఆధీకృత అధికారి ఫోన్ నెం. 8588983696, దయచేసి మీ ప్రశ్నను వాట్సప్ నెం. 9999078669 లో పంపండి.**
**13)** 1% టిడిఎస్ వర్తింబడును మరియు గరిష్టంగా ప్రకటించిన బిడ్ మొత్తం మీద అత్యధిక బిడ్డర్ ద్వారా చెల్లించబడుతుంది. యజమాని/రుణగ్రహీత(లు) యొక్క పాన్‌లో అత్యధిక బిడ్డర్ ద్వారా పేమెంట్ చెల్లించాల్సిన అవసరం ఉంటుంది మరియు ఒక చలాన్ కాపీ మా కంపెనీకి దాఖలు చేయాల్సి ఉంటుంది.
14) పై వివరాలకు సెక్యూర్డ్ క్రెడిటార్'స్ వెబ్‌సైట్ **http://surl.li/pvebt లో పొందుపరిచిన క్రింది లింక్‌ను చూడవచ్చు.**
15. దయచేసి **https://www.tatacapital.com/property-disposal.html** లింక్‌ని కూడా సందర్శించండి.
**దయచేసి గమనించండి-** టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ ఈ ఆస్తి అమ్మకం/ వేలం కోసం పేర్కొన్న వేలం భాగస్వామితో పాటు ఏ బ్రోకర్/ఏజెంట్‌ను నిమగ్నం చేయలేదు. ఆసక్తి ఉన్న పార్టీలు ఈ విషయంలో అన్ని సందేహాలు మరియు విచారణల కోసం దిగువ సంతకం చేసిన ఆధీకృత అధికారిని మాత్రమే సంప్రదించాలి.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తేది: 05.02.2024
సం/- అధీకృత అధికారి
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్